# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

తిరుపతి నెల్లూరు

శుక్రవారం 8 డిసెంబర్ 2023 పేజీలు : 6








- గూడూరులో మిచౌంగ్ తుఫాన్ బీభత్సం
- నియోజకవర్గంలోని కోట, వాకాడు మండలాల్లో వరద ఉధృతం
- తెగిన స్వర్ణముఖి నది కట్టలు
- నీట మునిగిన బాలిరెడ్డి పాళెం, దైవలాదిబ్బ,దొరువు కట్ట, కొత్తపట్నం, గోవిందపల్లి, ఉత్తమ నెల్లూరు,కొక్కు పాడు
- కొక్కు పాడు, దైవలాదిబ్బల్లో చిక్కుకున్న ప్రజలు
- సమాచారం అందుకొన్న ఆర్డీవో కిరణ్ కుమార్
- అగ్నిమాపక శాఖ, ఎస్డీ ఆర్ ఎఫ్, పోలీస్ బృందాలతో కొక్కు పాడు, దైవలాదిబ్బకు చేరుకొన్న ఆర్డీవో కిరణ్ కుమార్
- బోటు పై వెళ్లి గిరిజనులు, చిన్న పిల్లలను కాపాడిన ఆర్డివో కిరణ్ కుమార్
- ఎన్నో రోజులుగా ఆహారం లేక అలమటించిన గిరిజనులు, పిల్లలు
- వాళ్ళ ఆకలి తీర్చి ఒడ్డుకు చేర్చి పునరావాస కేంద్రంకు తరలించిన ఆర్డీవో కిరణ్ కుమార్
- కొక్కుపాడులో గిరిజన కుటుంబాలను కాపాడిన ఆర్డివో కిరణ్ కుమార్
- జీవితాంతం మీకు రుణపడి ఉంటాం : ఆర్డీవోకు వరద బాధితుల కృతజ్ఞతలు

# కిరణ్ మావయ్య... థాంక్యూ

## పేదల ఆకలి తీర్చిన ఆర్డీవో కిరణ్ కుమార్







**తిరుపతి బ్యూరో (ప్రశ్న న్యూస్) :** తిరుపతి జిల్లా, గూడూరు నియోజకవర్గం తూర్పు మండలాల్లో మిచౌంగ్ తుఫాను భీభత్సం సృష్టించింది . కోట, వాకాడు మండలాల్లో వర్షానికి స్వర్ణ ముఖి నది, కాలువలు వాగులు పొంగిపొర్లడంతో తీరా ప్రాంతం గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి.ముఖ్యం గా వాకాడు మండలం, బాలి రెడ్డి పాళెం వద్ద స్వర్ణముఖి నది కట్టలు తెగడంతో బాలిరెడ్డి పాళెం తో పాటు కోట మండలం లోని దైవలాదిబ్బ,దొరువు కట్ట, కొత్తపట్నం, గోవిందపల్లి, ఉత్తమ నెల్లూరు,కొక్కు పాడు గ్రామాలు నీట మునిగాయి.దింతో కోట మండలం లోని దైవలా దిబ్బ ప్రాంతం లోని రొయ్యల గుంటల పై 30గిరిజన కుటుంబాలు, కొక్కు పాడు లో 8గిరిజనులు నీటిలో చీక్కుకున్నారు. విషయం తెలుసుకొన్న ఆర్డివో కిరణ్ కుమార్ హుటా హుటిన ఆర్డివో కిరణ్ కుమార్ అగ్ని మాపక శాఖ,ఎస్డీ ఆర్ ఎఫ్, పోలీస్ బృందాలతో కొక్కు పాడు, దైవలాదిబ్బ గ్రామాలకు చేరుకొని రిస్క్యు ఆపరేషన్ చేపట్టి దైవలా దిబ్బ సమీపంలో రొయ్యలులి లిగుంటల వద్ద నున్న 30గిరిజను లు, పిల్లలు ను కాపాడారు.

...మిగతా 2 లో

**మిచౌంగ్ తుఫాన్‌లో ఆర్డీవో సేవలు భేష్**

# అనిల్ కుమార్.. చెన్నైకి వెళ్లాల్సిందే

- రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి
- 49వ డివిజన్‌లో పర్యటించిన మాజీ మంత్రి నారాయణ
- నారాయణకు సమస్యలను తెలియజేసిన స్థానిక ప్రజలు
- వైసీపీ నిర్లక్ష్యపాలనలో అవస్థలు పడుతున్నామని ఏకరువు
- ప్రజలకు ఎల్లప్పుడు టీడీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చిన మాజీ మంత్రి నారాయణ
- అనీల్ ఇక చెన్నైకి వెళ్లిపోవాల్సిందేనన్న రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి జోస్యం చెప్పారు.

5





# తుఫాన్ బాధితులను, రైతులను ఆదుకోవడంలో.. సీఎం జగన్ విఫలం

4

- మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

ప్రజాప్రశ్న
శుక్రవారం 8 డిసెంబర్ 2023





# విద్యుదాఘాతంతో రూ.1,40,000 విలువ చేసే ఆస్తి నష్టం

## లబోదిబో మంటున్న బాధితులు

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** తిరుపతి జిల్లా గూడూరు స్థానిక నల్లజాలమ్మ వీధి నందు 1,40,000 విలువ చేసే వస్తువులు కాలిపోవడం జరిగింది ఏసీ, ఫ్రిడ్జ్, వాషింగ్ మిషన్, మిక్సీ, వంటి వస్తువులు కాలిపోవడంతో లబోదిబో అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నా బాధితులు ఎస్ కే యాసిన్ ప్లంబర్ గా పనిచేస్తూ జీవనం సాగిస్తుంటాడు ఒక్కసారిగా ఇంత ఆస్తి నష్టం జరిగాక ఏం చేయాలో తెలియని పరిస్థితి.

# నీట మునిగిన పొలాలను పరిశీలించిన పరసా



**పెళ్ళకూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** పెళ్ళకూరు మండలంలో మిచ్చాంగ్ తుపాను కారణంగా కురిసిన వర్షాలకు నీట మునిగిన వరి పంట పొలాలను మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పరసారత్నం పరిశీలించారు.నష్టపోయిన రైతులను ఓదార్చారు. ఆయన వెంట తెలుగుదేశం పార్టీ యువ నాయకులు చింతల సతీష్ చంద్ర, జిల్లా సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు కందమూడి శివకుమార్, జిల్లా వాణిజ్య విభాగం కార్యదర్శి కలవకోలు మునీష్,టిడిపి సీనియర్ నాయకులు పేరం రమేష్ నాయుడు, కాటూరు గోపాలరెడ్డి,సోంపల్లి హరిబాబు,నూతలపాటి లక్ష్మీపతి, భీమినేని మురళీనాయుడు ఉన్నారు.

# వరద బాధితులకు నిత్యవసరాలు పంపిణీ



**నాయుడూపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** నాయుడుపేట స్వర్ణముఖి బ్రిడ్జి సమీపంలో మిచాంగ్ తుఫాన్ బాధితులకు పనబాక భూలక్ష్మి సేవా సమితి ఆధ్వర్యంలో పనబాక భూలక్ష్మి గురువారం బియ్యం, నిత్యవసరాలు, కూరగాయలు పంపిణీ చేశారు. అలాగే రైల్వే స్టేషన్ ప్రాంతంలో అనాధలకు ఆహార పొట్లాలు అందించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# కిరణ్ మావయ్యా థాంక్యూ




**తిరుపతి బ్యూరో (ప్రశ్న న్యూస్) :** తిరుపతి జిల్లా, గూడూరు నియోజకవర్గం తూర్పు మండలాల్లో మిచౌంగ్ తుఫాను భీభత్సం సృష్టించింది . కోట, వాకాడు మండలాల్లో వర్షానికి స్వర్ణ ముఖి నది, కాలువలు వాగులు పొంగిపొర్లడంతో తీరా ప్రాంతం గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి.ముఖ్యం గా వాకాడు మండలం, బాలి రెడ్డి పాళెం వద్ద స్వర్ణముఖి నది కట్టలు తెగడంతో బాలిరెడ్డి పాళెం తో పాటు కోట మండలం లోని దైవలాదిబ్బ,దొరువు కట్ట, కొత్తపట్నం, గోవిందపల్లి, ఉత్తమ నెల్లూరు,కొక్కు పాడు గ్రామాలు నీట మునిగాయి.దింతో కోట మండలం లోని దైవలా దిబ్బ ప్రాంతం లోని రొయ్యల గుంటల పై 30గిరిజన కుటుంబాలు, కొక్కు పాడు లో 8గిరిజనులు నీటిలో చిక్కుకున్నారు. విషయం తెలుసుకొన్న ఆర్డీవో కిరణ్ కుమార్ హుటా హుటిన ఆర్డీవో కిరణ్ కుమార్ అగ్ని మాపక శాఖ,ఎస్డీ ఆర్ ఎఫ్, పోలీస్ బృందాలతో కొక్కు పాడు, దైవలాదిబ్బ గ్రామాలకు చేరుకొని రిస్క్యు ఆపరేషన్ చేపట్టి దైవలా దిబ్బ సమీపంలో రొయ్యలులి లిగుంటల వద్ద నున్న 30గిరిజను లు, పిల్లలు ను కాపాడారు. అప్పటికే నీరసం చెందిన గిరిజనులు, పిల్లలకు ఆహారం అందించి ఆకలి తీర్చి తరువాత ఒడ్డుకు చేర్చి పునరావాస కేంద్రం కు తరలించి ఆర్డీవో కిరణ్ కుమార్ ప్రాణ దాత అయ్యారు.

## కిరణ్ మామయ్య థాంక్యూ

దైవలా దిబ్బ సమీపంలో రొయ్యలు గుంట వద్ద కాపలా ఉంటున్న సుమారు 10కుటుంబాల గిరిజనులు వరదల్లో చీక్కుకున్నారు. రెండు రోజుల గా వారి గురుంచి ఎవ్వరికి తెలియదు. స్థానికులు తెలుసుకొని ఆర్డీవో కు సమాచారం అందించారు. రెండు రోజులు పిల్లలు ఆకలి తో అలమటించి నీరసం చెందారు. ఆర్డీవో రిస్క్యుఆపరేషన్ చేపట్టి గిరిజనులు, పిల్లలను కాపాడి వారి ఆకలి తీర్చి క్షేమంగా వారిని ఒడ్డుకు చేర్చడం తో పిల్లలు థాంక్యూ కిరణ్ మామయ్య.అంటూ ఆత్మీయంగా పలకరించి ముద్దులు పెట్టారు.

## ఒక్క ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టిన ఆర్డీవో..

మిచౌంగ్ తుఫాను భీభత్సంలో గూడూరు డివిజన్ లో ఒక్క ప్రాణ నష్టం జరగ కుండా ఆర్డీవో కిరణ్ కిరణ్ కుమార్ ముందుస్తూ చర్యలు చేపట్టడమే ప్రధాన కారణం అందులో ఎటువంటి సందేహం అక్కర్లేదు. ఎప్పుడైతే మిచౌంగ్ తుఫాను అనౌన్స్ చేశారో అప్పటి నుండి అధికారులు తో సమీక్షలు జరిపి గ్రామాల్లో అధికారులు ను ఉంచి ఎప్పటికప్పుడు పరివేక్షణ చేస్తూ రాత్రి అనక పగలు అనక గ్రామాల్లో పర్యటించి తుఫాన్ భారీ నుండి ప్రజలను కాపాడారు.చివరకు వరదల్లో చిక్కుకున్నఎన్నో కుటుంబాలను కాపాడి రియల్ హీరో అయ్యారు. ఆర్డీవో చేసిన సాహసాలు డేరింగ్ అండ్ డైనమిక్ అధికారి అనిపించుకున్నారు.

## -మాండస్ తుఫాన్ నుండి మిచౌంగ్ తుఫాన్ వరకు ఆర్డీవో కిరణ్ కుమార్ సేవలు.. సహోసోపేతం.

మాండస్ తుఫాన్ సమయంలో ఆర్డీవో కిరణ్ కుమార్ చేసిన సాహసాలు ఒక్క చరిత్ర గా నిలిచాయి. గూడూరు డివిజన్ ప్రజలు ఎంతోమంది సబ్ కలెక్టర్ లు, ఆర్డీవో లను చూసి ఉంటారు. కానీ ఆర్డీవో కిరణ్ కుమార్ లాంటి అధికారి నీ చుసిన ప్రజలు అధికారి అంటే ఇలానే ఉండాలి అనీ కధలు కధలు గా చెప్పుకోవడం బహుశా ఈ గూడూరు డివిజన్ లో చూసి ఉంటారు. ప్రజలకు సేవ చేయడం, అభివృద్ధి చేయడమే అజెండా గా పెట్టుకొని అహర్నిశలు శ్రమిస్తు ప్రజాధికారి అయ్యారు ఆర్డీవో కిరణ్ కుమార్.ఇప్పుడు మిచౌంగ్ తుఫాన్ లో ఆర్డీవో చేసిన సేవలకు నియోజకవర్గం ప్రజలు నీరజనాలు పలుకుతున్నారు.జయహో కిరణ్.జయ జయహో కిరణ్ అంటూ గూడూరు నియోజకవర్గం లో పేరు మర్మోగుతుంది.



# వరద బాధితులకు నగదు, నిత్యావసరాలు పంపిణీ చేసిన ఎంపిపి కురుగొండ ధనలక్ష్మి

**నాయుడూపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** నాయుడుపేట మండలంలోని అన్నమేడు పంచాయతీ గిరిజన కాలనీలో గురువారం నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి స్థానిక వైసిపి నాయకులతో కలిసి వరద బాధితులకు ప్రభుత్వం అందించిన నగదు,నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వరద బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుందని తెలియజేశారు. అనంతరం గిరిజన కాలనీలోని 43 కుటుంబాల వారికి నగదు, బియ్యం నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అన్నమేడు సర్పంచ్ కే జ్యోతి, ఎంపీటీసీ సభ్యులు బి ఆదేమ్మ, ఉప సర్పంచ్ పి అమరావతి, కార్యదర్శి ఎం గోపాల్, వీఆర్వో మురళి, పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# అధికారులతో తుఫాను ప్రభావంపై ఎమ్మెల్యే సమీక్ష

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** మిచాంగ్ తుఫాను అతులాకుతలం చేసిందని,అన్నీ శాఖల అధికారులు యుద్ధప్రాతిపదికన పనులు చేస్తున్నారని ఎమ్మెల్యే వరప్రసాద్ రావు,స్వచ్ఛఆంధ్ర సంస్ద చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ పేర్కొన్నారు.గూడూరు పట్టణంలోని పురపాలక కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో వారు తుఫాను ప్రభావంపై సమీక్షించారు.తుఫాను కారణంగా నియోజకవర్గంతోపాటు గూడూరు పట్టణంలో అపార నష్టం వాటిల్లింది..ఈ నేపద్యంలో పట్టణంలోని పురపాలక కార్యాలయంలో ఎమ్మెల్యే వరప్రసాద్ రావు,స్వచ్ఛఆంధ్ర సంస్ద చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ,వైకాపా సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్ రెడ్డి వివిద శాఖల అధికారులతో నష్టం అంచనాపై సమీక్షించారు.ఏయే ప్రాంతాలు దెబ్బతిన్నాయో...పనులు ఎంతవరకు చేశారో అన్న వివరాలు అడిగి తెలుసుకున్నారులి

-అనంతరం ఎమ్మెల్యే వరప్రసాద్ రావు మాట్లాడుతూ

తుఫాను కారణంగ పంటలు దెబ్బతిన్నాయన్నారు.పలు గ్రామాల్లో రాకపోకలు నిలిచిపోయాయని,సీఎం జగన్మోహన్ రెడ్డి వాకాడు మండలంలో ఏరియల్ సర్వే చేపడుతారన్నారు.నష్టపోయిన వారందరినీ ఆదుకోవడం జరుగుతుందని తెలిపారు.వాటర్ ప్లాంట్ ల నిర్వాహకులు తాగునీటిని అధిక మొత్తానికి విక్రయిస్తున్నారని,నిఘా ఉంచి చర్యలు తీసుకోవాలని కమిషనర్ ను ఆదేశించామని ఆయన వివరించారు.

-స్వచ్ఛఆంధ్ర సంస్ద చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ మాట్లాడుతూ



తుఫాను కారణంగా గూడూరు అతులాకుతలమైందన్నారు. విద్యుత్,ఇతర శాఖల అధికారులు యుద్ధప్రాతిపదికన పనులు చేస్తున్నారని,ప్రజలు సహకరించాలని కోరారు.ప్రధానంగా సొసైటీ,ఆర్టీసీ తదితర ప్రాంతాలు బాగా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు.విద్యుత్ సమస్య కారణంగా నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిందని,అధికారులు ట్యాంకర్లద్వారా నీటిని ప్రజలకు అందిస్తున్నారన్నారు.వీలైనంత త్వరితగతిన సాధారణ పరిస్థితులు నెలకొంటాయి ని ఆమె వివరించారు.ఇంకా మరికొందరు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో నాయకులు బోమిడి శ్రీనివాసులు,కోడూరు మీరారెడ్డి,బత్తిని విజయకుమార్, అజీజ్ ఖాన్,మురళి,ఆల్తాఫ్,కమిషనర్ వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న శుక్రవారం 8 డిసెంబర్ 2023

# వరద బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుంది





- మిచౌంగ్ తుఫాన్ వరద బాధితులకు అండగా

ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

*మీచౌంగ్ తుఫాన్ నేపథ్యంలో సూళ్లూరుపేట మండలంలోని కోటపోలూరు కాలనీ నందు నివసిస్తున్న ప్రజలను గురువారం ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ప్రభుత్వ అధికారులతో కలిసి తుఫాన్ వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.అకాల వర్షం వల్ల నష్టపోయిన ఇళ్లకు,పొలాలకు ప్రభుత్వం తరపున నష్టపరిహారం అందజేస్తామని హామీ ఇచ్చారు.వట్రపాలెం ప్రజలారా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.. జగనన్న ప్రభుత్వం మీ అందరకు అండగా ఉంటుందిఎమ్మెల్యే కిలివేటిసంజీవయ్య భరోసా ఇచ్చారు.*

*మీ సమస్యలను చూసి వెళ్లే ప్రభుత్వం కాదు ఇది మీ సమస్యలను పరిష్కరించే జగనన్న ప్రభుత్వం ఇది. దీనికి నిదర్శనమే ఇక్కడ ఉన్నటువంటి సిమెంటు రోడ్డు. రాబోయే రోజులలో కూడా వట్రపాలెం ప్రజలకు జగనన్న ప్రభుత్వం అండగా నిలుస్తుంది అని అన్నారు.ఇక్కడ జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి వచ్చాం.అతి త్వరలోనే అవసరమైన చోట రెండు మూడు సిమెంట్ రోడ్లు వేస్తాం అని పడిపోయిన పూరిళ్ళ స్థానంలో జగనన్న ఇల్లు తక్షణమే ఏర్పాటు చేస్తాం అని ఆయన అన్నారు.*

**తిరుపతి బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** వరద బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుందనిఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. గురువారం ఆయన మండలంలోని వట్రపాలెంలో పర్యటించారు.ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,జగనన్న ప్రభుత్వం మీ అందరకు అండగా ఉంటుందని తెలిపారు. సమస్యలను చూసి వెళ్లే ప్రభుత్వం కాదు, సమస్యలను పరిష్కరించే జగనన్న ప్రభుత్వం అన్నారు.దీనికి నిదర్శనమే ఇక్కడ సిమెంటు రోడ్లుఅన్నారు.రాబోయే రోజులలో కూడా వట్లపాలెం ప్రజలకు జగనన్న ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. జరిగిన నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం అందిస్తామన్నారు. త్వరలో రెండు మూడు నెలలు లోనే సిమెంట్ రోడ్లు వేస్తామన్నారు.పడిపోయిన పూరిళ్ళ స్థానంలో జగనన్న ఇళ్ళు నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తామన్నారు.ఎమ్మెల్యే వెంట సూళ్లూరుపేట ఎంపీపీ అల్లూరు అనిల్ రెడ్డి,మునిసిపల్ వైస్ ప్రెసిడెంట్ చిన్ని సత్యనారాయణ, కౌన్సిలర్ లక్ష్మి,మీజురు రామకృష్ణ రెడ్డి,జెట్టి, అలవల సురేష్,వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు,ప్రజా ప్రతినిధులు,అధికార ప్రతినిధులు ఉన్నారు.





# ఓటర్ల నమోదు పక్రియను కార్యక్రమాన్ని పారదర్శకంగా చేపట్టాలి..!



- ఓటర్ల జాబితా ప్రక్రియలో బిఎల్వోల పాత్ర ముఖ్యమైనది..!
- రాష్ట్ర కాలేజీ విద్య కమీషనర్, ఎన్నికల రోల్ అబ్జర్వర్ పోలా భాస్కర్

తిరుపతి బ్యూరో ( ప్రశ్న న్యూస్) ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పారదర్శకంగా ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని రాష్ట్ర కాలేజీ విద్య కమీషనర్, ఎన్నికల రోల్ అబ్జర్వర్ పోలా భాస్కర్ ఈ ఆర్ ఓ లను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నందు ఎన్నికల రోల్ అబ్జర్వర్ పోలా భాస్కర్ ఈ ఆర్ ఓ లు, పొలిటికల్ పార్టీ నేతలతో కలసి ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ- 2024 పక్రియ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భ%శీ%గా రోల్ అబ్జర్వర్ మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా ప్రక్రియలు బిఎల్వోలు పాత్ర ముఖ్యమైనదని తెలిపారు. ఈ ఆర్ ఓ లు, బిఎల్వోలు కలిసికట్టుగా ఎన్నికల ప్రక్రియకు పనిచేయాలని అన్నారు. ప్రతీ పోలింగ్ బూత్‌లో బీఎల్‌వోలు ఓటర్ల నమోదు పక్రియను నిశితంగా పరిశీలించేలా కృషి చేయాలని తెలిపారు. బి ఎల్ ఓ లు అందురు వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాల పరిధిలో అందుబాటులో ఉండాలని అన్నారు. ఈ నెల 9 వ తేదీ లోపు వాటర్ జాబితాకు సంబంధించిన మార్పులు చేర్పుల క్లెయిమ్స్ ను తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మార్పులు, చేర్పులకు సంబంధించిన దరఖాస్తులను జనవరి 5 వ తేదీన ఓటర్ల జాబితాను విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. క్లైములు విషయంలో ఈ ఆర్ ఓ లు, బి ఎల్ ఓ లు దగ్గరుండి పక్రియను పూర్తి చేయాలన్నారు. ఓటర్ల జాబితాలో తప్పులు లేకుండా చూసుకోవాలని, మరణించిన వ్యక్తుల సమాచారాన్ని సంబంధించిన ధృవీకరణ పత్రాలను సరి చూసుకోవాలన్నారు.

ఈ సమావేశంలో ఈ ఆర్ ఓ లు హరిత, శ్రీనివాసులు, రవిశంకర్ రెడ్డి, నిశాంత్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర రెడ్డి, తాసిల్దారులు , రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయుధం లేని పోరాటం అవివేకం...! ఓటు అనే ఆయుధంతో పోరాడుదాం...!


- నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులుషేక్. అబ్దుల్ అజీజ్
- మనం వేసే ఓటు భవిష్యత్తును నిర్ణయిస్తుంది.
- ఓటర్ నమోదు పట్ల టీడీపీ శ్రేణులు బాధ్యతగా వ్యవహరించాలి



**నెల్లూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** ఆ యుధం లేని పోరాటం అవివేకమని, ఓటు అనే ఆయుధంతో పోరాడుదామని అని నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షు లు అబ్దుల్ అజీజ్ పిలుపునిచ్చారు. ఓటర్ నమోదు కార్యక్రమం డిసెంబర్ 9 వ తేదీతో ముగుస్తుండడంతో నెల్లూరు పార్ల మెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ప్రజలను ఉద్దేశించి ప్రకటనను విడుదల చేశారు. ఓటు రాజ్యాంగం కల్పించిన గొప్ప అయుధమని, మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్ణయిస్తుందని, విలువలు పాటించే నాయ కుడిని ఎన్నుకుని రాష్ట్ర భవితను కాపాడాలని కోరారు. ప్రతి ఓటు కీలక మేనని, ప్రతి ఒక్క టీడీపీ కార్యకర్త తమ పరిధిలోని ఓటర్లను నమోదు చేసేందుకు బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. ఓటర్ నమోదు కు కేవలం రెండు రోజుల సమయం మాత్రమే ఉందని ఓటర్ జాబితాలో ఓట్లు లేని వారు, 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ డిసెంబర్ 9 లోపు తప్పనిసరిగా తమ ఓట్లను నమోదు చేసుకోవాలని సూచించారు.

## నష్టపోయిన రైతులకు నష్టపరిహారం వెంటనే ఇవ్వాలి సి.పి.ఎం.డిమాండ్

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** తిరుపతి జిల్లా గూడూరు డివిజన్లో ఇటీవల బీభత్సవం సృష్టించిన "మిచౌ%శీ%గ్" తుపాన్ కారణంగా తీవ్రంగా నష్టపోయిన నిరాశ్రయులకు, రైతులకు నిరుపేదలకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని గురువారం గూడూరు ఎమ్మార్వో ని కలిసి సి.పి.ఎం. పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ తుఫాను కారణంగా గూడూరు మండలంలోని చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్న ప్రజలు, చాలామంది నిరాశ్రయులు కావడం తీవ్రంగా నష్టపోవడం జరిగింది. ఇళ్లల్లో వరద నీరు చేరుకోవడంతో ఉన్న పొప్పు దినుసులు, బియ్యం, పిల్లలు చదువుకునే పుస్తకాలు మొదలు, ఎలక్ట్రికల్ వస్తువులు, మొత్తం వరద తాకిడికి కొట్టుకుపోవడం జరిగిందని, బాధితులు తినడానికి తిండి లేక, కట్టుకునే దానికి బట్టలేక, నాన్న ఇబ్బందులకు గురి అవుతున్నారని. ఇదేవిధంగా రైతులు, కౌవులు రైతులు, తుఫానుకు ముందు వేసిన నారుమల్లు, మరియు నారువేసిన పొలాల్లో, ఇసుక మెట్లు పెట్టి, పొలాలకి గండ్లు పడి, వేసిన నార్లు వరద తాకిడికి కొట్టుకుపోవడంతో ప్రతి రైతు ఈ తుఫాను తాకిడికి ఎకరాకి 25 వేల రూపాయలు చొప్పున నష్టపోవడం జరిగిందని, పైవారికి పప్పు దినుసులు, బియ్యము, ఆర్థిక సహాయం తో పాటు రైతులకి వరి విత్తనాలు సకాలంలో అందజేసి ఆదుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి.పి.ఎం. సెంటర్ శాఖ కార్యదర్శి జోగి. శివకుమార్, బి.వి.రమణయ్య, ఎస్.సురేష్, బి.గోపీనాథ్, అడపాల ప్రసాద్, నారాయణ, బి.చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాప్రశ్న
శుక్రవారం 8 డిసెంబర్ 2023







# తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో పర్యటించిన సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**నెల్లూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** మనుబోలు మండలములో వరద ముంపుకు గురైన కొలనకుదురు గ్రామం లో గురువారం సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డికొలనకుదురు గ్రామంలో నీట మునిగిన నారు మళ్లు, నారు పొలాలను పరిశీలించారు., పిడూరు,కట్టువపల్లి, కొలనకుదురు ఈ మూడు గ్రామాలకు చెందిన చెరువును పరిశీలించిన రాజగోపాల్ రెడ్డిఈ ప్రభుత్వం లో ఈ చెరువు కట్ట పనులను నాసిరకంగా చేసినందువలన చెరువు కట్ట చాలా మేరకు దెబ్బతిన్న పరిస్థితిని పరిశీలించిన రాజగోపాల్ రెడ్డి అన్నారు .ఆయన వెంట తేదేపా నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# తుఫాన్ బాధితులను, రైతులను ఆదుకోవడంలో సీఎం జగన్ విఫలం



**గూడూరు ప్రతినిధి( ప్రశ్న న్యూస్) :** మిచౌంగ్ తుపానుభాదితులను, రైతులను ఆదుకోవడంలో సీఎం జగన్ విఫలయ్యారని మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ ఆరోపించారు. తుఫాన్ వల్ల గూడూరు నియోజకవర్గంలోనివాకాడు మండలం లో తుఫాను కారణంగా ఇరవై వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది అని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు వాకాడు మండలం లో తుఫాను ప్రభావిత ప్రాంతాలలో సుడిగాలి పర్యటన చేసిన - మాజీ శాసన సభ్యులు, పాశిం సునీల్ కుమార్ గురువారం వాకాడు మండల పరిధిలోని తుఫాన్ ముంపుకు గురైన బాలిరెడ్డిపాలెం, ముట్టెంబాక, తిరుమూరు గ్రామాల నందు పర్యటించారు.ఆయ గ్రామాలలో వీధి వీధి తిరుగుతూ తుఫాన్ సంభవించినప్పుడు ఎదుర్కొన్న పరిస్థితులను, ప్రజలను అడిగి తెలుసుకున్నారు.తుఫాను వలన గ్రామాలలో దెబ్బతిన్న రోడ్లను, కూలిపోయిన ఇళ్లను పరిశీలించారు.బాలిరెడ్డి పాలెం గ్రామం నందు ఇల్లు కోల్పోయిన బాధితులకు 10 వేలు, పడిపోయిన పూరి గుడిసెలో ఉంటున్న 2 కుటుంబాల వారికి 5వేల రూపాయల చొప్పున ఆర్థిక సాహాయం అందజేశారు.తుఫాన్ పరిస్థితుల దృష్ట్యా బాలిరెడ్డి పాలెంలో ముఖ్యమంత్రి పర్యటన ఉన్న నేపథ్యంలో గ్రామంలోని ప్రతి ఇంటికి 10,000 చొప్పున ఆర్థిక సాయం అందించాలని, సకాలంలో నిత్యావసర సరుకులు అందజేయాలని అన్నారు.ఐదు రోజులుగా నిలిచిపోయిన మౌలిక వసతులను పునరుద్ధరించాలని, బాలిరెడ్డి పాలెం వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని అన్నారు.ఇసుక మేటలు వేసిన రైతుల పొలంలోని ఇసుకను రైతులే అమ్ముకునే వెసులుబాటు కల్పించాలని కోరారు. నియోజకవర్గంలో దాదాపుగా 30 వేల ఎకరాలు వరి నాట్లు వేసుంటే అందులో దాదాపుగా 20 వేల ఎకరాలు మునిగిపోయింది.8 వేల ఎకరాలలో వరి నార్లు పోసుంటే సుమారుగా 5 వేల ఎకరాలు మునిగిపోయింది.740 ఎకరాలలో ఉన్న ఆక్వా రైతులు దెబ్బతిన్నారు,100 ఎకరాల మిరప,50 ఎకరాల నిమ్మ రైతులు నష్టపోయారు.
దళిత నియోజకవర్గం అయిన గూడూరు తుఫాన్ ప్రభావంతో ఆక్వా, వ్యవసాయం, మిరప, నిమ్మ రైతులు తీవ్రంగా నష్టపోయారు ,వెంటనే పంట నష్టాన్ని అంచనావేసి ఆదుకోవాలన్నారు.తాను ప్రతిపక్ష నేతగా రాజకీయం కోసం మాట్లాడటం లేదని, ఓ దళిత నేతగా దళిత ప్రజల క్షేమం కోసం ముఖ్యమంత్రికి చేతులెత్తి మొక్కుతున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలం పార్టీ అధ్యక్షులు దువ్వూరు మధు సూధన్ రెడ్డి, మాజీ జడ్పిటిసిబత్తిన ప్రమీల,నాయకులు సుధాకర్ రెడ్డి,మోహన్ నాయుడు,రౌతు రమణయ్య,మామిడి గోవిందయ్య,కుంచం దయాకర్,అన్నమేటి చంద్రయ్య,రాజయ్య,బత్తిన పోలయ్య,గౌస్ బాషా, మాదర్ సాహెబ్,యువత పంత్రంగం అరుణ్,కడిమి వెంకటేష్,కావలి మనోహర్ స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# సీఎం పర్యటనకు ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ వెంకటరమణ రెడ్డి



**ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వాకాడు మండలంలో శుక్రవారం పర్యటించనున్నారు. కలెక్టర్ వెంకటరమణ రెడ్డి ఏర్పాట్లు పరిశీలించారు. బాలిరెడ్డి పాలెంలో తుపాన్ బాధితులతో సీఎం మాట్లాడేలా ఏర్పాట్లు చేశారు. కోట మండలం విద్యానగర్ కళాశాలలో హెలికాప్టర్ దిగేందుకు సిద్ధం చేస్తున్నారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో బాలిరెడ్డిపాలెంకి సీఎం వెళ్లేలా అధికారులు రూట్ మ్యాప్ రెడీ చేశారు**

**తిరుపతి బ్యూరో (ప్రశ్న న్యూస్) :** డిసెంబర్ 8 న శుక్రవారం తిరుపతి జిల్లా వాకాడు బాలి రెడ్డి పాలెం నందు తుఫాన్ బాధితులతో ముఖాముఖి పరామర్శించనున్న సిఎం జగన్ మోహన్ రెడ్డి.మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో తిరుపతి జిల్లాలో దెబ్బ తిన్న ప్రాంతాల సందర్శన లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తుఫాన్ బాధితులతో ముఖాముఖి మాట్లాడడానికి వాకాడు మండలం బాలిరెడ్డి పాలెం కి డిసెంబర్ 8 న శుక్రవారం రానున్నారని జిల్లా కలెక్టర్ కె.వెంకట రమణారెడ్డి తెలిపారు.గురువారం మధ్యాహ్నం స్థానిక వాకాడు ఎంపిడిఓ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, జెసి డికె బాలాజి, ఎంఎల్సి మెరుగ మురళి, చంద్ర శేఖర్ రెడ్డి లతో కలిసి సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీఎం శుక్రవారం ఉదయం ఎన్ బి ఆర్ కె కళాశాల, కోట మండలం నందు ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ కు చేరుకుని అక్కడ నుండి బయల్దేరి బాలిరెడ్డిపాలెం లో అక్కడ ప్రాంతాన్ని పరిశీలించి తుఫాన్ బాధితులతో ముఖాముఖి మాట్లాడతారని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని అధికారులను ఆదేశించారు. నిరంతర విద్యుత్ సరఫరా, స్టాండ్ బై జనరేటర్ ఏర్పాటు, శానిటేషన్, మెడికల్ ఏర్పాట్లు, సేఫ్ రూమ్ ఏర్పాటు తదితరాలు ఉండాలని అన్నారు. తుఫాన్ సహాయక చర్యలు సంబంధిత శాఖలు కొనసాగించాలని సూచించారు. ఎస్పీ మాట్లాడుతూ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గూడూరు కిరణ్ కుమార్, జిల్లా అధికారులు, ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాప్రశ్న శుక్రవారం 8 డిసెంబర్ 2023

# అనిల్ కుమార్ చెన్నైకి వెళ్లాల్సిందే



**వచ్చే ఎన్నికల తర్వాత ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ చెన్నై వెళ్లిపోవాల్సిందేనని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అన్నారు. నెల్లూరులో ఆయన మీడియాతో మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో నెల్లూరు సిటీ నుంచి డాక్టర్ పొంగూరు నారాయణ ఘన విజయం సాధించడం ఖాయమన్నారు. తాను కూడా రెండు సార్లు ఎమ్మెల్యే అవుతానని జాతకం చెప్పారని, కానీ అది జరగలేదన్నారు**

**నెల్లూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** నెల్లూరు నగరం 49వ డివిజన్ గుండ్ల సుబ్బారెడ్డితోట ప్రాంతంలో మాజీ మంత్రి పొంగూరు నారాయణ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం గురువారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్‌కు విచ్చేసిన మాజీ మంత్రి నారాయణకి టీడీపీ శ్రేణులు, ప్రజలు ఘనస్వాగతం పలికారు. అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. ఈ క్రమంలో నారాయణ ప్రజలతో మాట్లాడారు. స్థానిక సమస్యలపై ఆరా తీశారు. తుఫాన్ కారణంగా నష్టపోయిన ప్రాంతాలను నారాయణ స్వయంగా పరిశీలించి ప్రజల వద్ద నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు నారాయణకు స్థానిక సమస్యలను ఏకరువు పెట్టారు. వైసీపీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం, అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంతో తాము ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకుని జీవనం సాగిస్తున్నామని తమ బాధలను మాజీ మంత్రి నారాయణకు తెలియజేశారు.



టీడీపీ ప్రభుత్వ హయాంలో ఉన్న భద్రత... ప్రస్తుత వైసీపీ పాలనలో తమకు లేదంటూ ప్రజలు వాపోయారు. మిచౌంగ్ తుఫాన్‌తో తమ ప్రాంతప్రజలు అల్లాడుతుంటే ఎవరు పట్టించుకున్న పాపానపోలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా చెట్లు తమ రేకుల ఇళ్లపై వాలి ఉండడంతో ఏ సమయంలో ఏ ప్రమాదం జరుగుతుందో నని బిక్కుబిక్కుమంటూ ఉన్నామని ప్రజలు నారాయణకు తెలియజేశారు. ఇందుకు స్పందించిన మాజీ మంత్రి నారాయణ వెంటనే మున్సిపల్ అధికారులకు సెల్‌ఫోన్ ద్వారా సమాచారం అందజేసి సమస్యను పరిష్కరించాలని తెలియజేశారు. అదేవిధంగా పలువురు ప్రజలు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. రానున్న టీడీపీ ప్రభుత్వంలో ప్రజలకు సుపరిపాలన అందిస్తామని నారాయణ.అక్కడి ప్రజలందరికీ హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వ ప్రజాప్రతినిధుల అవగాహన లోపంతో ప్రజలు విపత్తుల సమయంలో అవస్థలు పడుతున్నారన్నారు. తుఫాన్ విపత్తును ఎదుర్కోవడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందని తెలిపారు. అనివార్య కారణాల వల్ల తాను అందుబాటులో లేకపోయినప్పటికీ టీడీపీ శ్రేణులు ప్రజలకు భరోసా కల్పించారని, తుఫాన్ సమయంలో అండగా నిలిచారని చెప్పారు. ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మిచౌంగ్ తుఫాన్ కారణంగా నష్టపోయిన ప్రజలను ఆదుకోవడంలో టీడీపీ శ్రేణులు ముందున్నారని చెప్పారు. స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు. అనంతరం రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు అన్నింటా ఘోరంగా విఫలమయ్యారని ధ్వజమెత్తారు. నెల్లూరులో నారాయణకు యాభై వేల మెజార్టీ వస్తుందని చెప్పారు. అనీల్ జోస్యం చెప్పించుకోవడం కాదు హాయిగా వెళ్లి చెన్నైలో విశాంత్రి తీసుకోవాలని చమత్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు షేక్ కరిముల్లా,49వ డివిజన్ ఇంచార్జ్ ఖాదర్ బాషా,నగర మహిళ అధ్యక్షురాలు కపిర రేవతి , సీనియర్ న్యాయవాది నన్నే సాహెబ్ ,రమేశ్ రెడ్డి ,గౌస్ బాషా, షబ్బీర్ ,టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.







# వరద బాధితులకు అండగా ఉంటా :ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి



**ప్రజా ప్రశ్న ప్రత్యేక ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** మిచౌంగ్ తుఫాన్ వల్ల కురిసిన భారీ వర్షాలకు, ఈదురు గాలులకు దెబ్బతిన్న ప్రాంతాలలో పర్యటించిన శాసన మండలి సభ్యులు బల్లి కళ్యాణ్ చక్రవర్తి.తిరుపతి జిల్లా వాకాడు మండలం,దుగరాజపట్నం పంచాయతీ,కాకివాకం గ్రామాన్ని సందర్శించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి సభ్యులు బల్లి కళ్యాణ్ చక్రవర్తి.మిచౌంగ్ తుఫాన్ వల్ల,నాలుగు రోజులు నుండి ప్రపంచంతో సంబంధాలు తెగిపోయి తీర ప్రాంతంలో, నాలుగు వైపులా నీటి మధ్యలో ఇరుక్కుపోయిన కాకివాకం గ్రామ ప్రజల్ని కలుసుకున్న ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి. మీకు అండగా ఉంటానని హామీ ఇచ్చిన ఎమ్మెల్సీ.ఈ గ్రామంలో నివసిస్తున్న ప్రతి కుటుంబానికి ఇరవై అయిదు కేజిల బియ్యం, కూరగాయలు స్వయంగా వెళ్లి ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి ఇవ్వడం జరిగింది.దుగరాజపట్నం నుండి రెండు గంటలు పడవలో ప్రయాణం చేసి కాకివాకం గ్రామానికి చేరుకోవడం జరిగింది.ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ, గూడూరు నియోజవర్గంకి సంబంధించి ఎప్పుడు వరదలు వచ్చినా,విపత్తులు వచ్చినా,అధికారులు తప్పకుండా గుర్తించుకోవలసిన మొట్టమొదటి గ్రామం కాకివాకం అని తెలియజేశారు.రేపు వాకాడు మండలం కి విచ్చేయుచున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కి తప్పకుండా ఈ గ్రామం యొక్క సమస్యలను తీసుకొని వెళ్తానని ఎమ్మెల్సీ తెలియజేశారు.వరదలలో నష్ట పోయిన రైతులు, ఆక్వా రైతులు, గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం నుండి త్వరగా నష్ట పరిహారం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.ఎమ్మెల్సీ వెంట గూడూరు నియోజకవర్గ వై.యస్.ఆర్.సి.పి యూత్ అధ్యక్షుడు చిల్లకూరు సాయి ప్రసాద్ రెడ్డి,వై.యస్.ఆర్.సి.పి నాయకులు కె.దిలీప్ రెడ్డి,వెంకటగిరి





వై.యస్.ఆర్.సి.పి యూత్ అధ్యక్షుడు కె.శ్రీనివాస్ రాజు (యోగి),దుగ్గరాజుపట్నం సర్పంచ్ మహేంద్ర,కొణిదెల నాగేంద్ర,బి.సి సంఘం అధ్యక్షుడు జగదీష్ పాల్గొన్నారు.



ప్రజాప్రశ్న
శుక్రవారం 8 డిసెంబర్ 2023

# మిచౌంగ్ భీభత్సం.. మిగిల్చిన నష్టం







- కూలిన నిమ్మ, మామిడి, అరటి, జామాయిల్ తోటలు
- నష్టాలు విషాదంలో చెన్నూరు రైతాంగం

1. వేళ్లు పెకిలించుకుని నేలవాలిన నిమ్మ చెట్లు
2. నేలకొరిగిన మామిడి చెట్లు
3. ధ్వంసమైన అరటితోట
4. నేలకొరిగిన నిమ్మతోటను చూపిస్తున్న బాధిత రైతు రవీంద్రా రెడ్డి
5. పడిపోయిన మామిడి చెట్లను చూపుతున్న రైతు

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** మిచౌంగ్ తుఫాన్ గూడూరు నియోజకవర్గంలో తీవ్ర భీభత్సం సృష్టించింది. వేల ఎకరాలలో వరినారు, పైరు కుళ్లిపోయింది. వందల ఎకరాలలో నిమ్మ, మామిడి, అరటి, మిరప వంటి ఉద్యానవన పంటలూ ధ్వంసమయ్యాయి. ముఖ్యంగా గూడూరు మండలం చెన్నూరు పంచాయతీ పరిధిలో రైతులు లక్షల రూపాయల నష్టాన్నిఛవిచూడాల్సి వచ్చింది. దీంతో గూడూరు మండలం చెన్నూరు గ్రామ రైతాంగం విషాదంలో మునిగిపోయింది. తుఫాన్ కారణంగా వీచిన గాలులు, వర్షానికి వరి పంట నీట మునిగింది. నిమ్మ, మామిడి, అరటి, జామాయిల్, సవక చెట్లు . గత వారం రోజులుగా వర్షంలో నాని ఉండడంతో ధాన్యం మొలకలు ఎత్తుతున్న పరిస్థితి. పంట కోసి నూర్పిలు చేస్తే కనీసం ఖర్చులు కూడా రావని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం కష్టించి పెంచిన నిమ్మ, మామిడి, అరటి తోటలు నేలకొరగడంతో ఆవేదన మిగిల్చిందని చెన్నూరు



రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని చెన్నూరు రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. తుఫాన్ కారణంగా దెబ్బతిన్న తోటలను స్థానిక సచివాలయం ఆర్ బీకే ప్రతినిధి దివ్య పరిశీలించారు. పంట నష్టాన్ని అంచనా వేసి ప్రతిపాదనలను సిద్ధం చేసి ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు దివ్య తెలిపారు. ఈ సందర్భంగా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలిస్తున్న విలేకరులతో చెన్నూరు రైతులు మాట్లాడారు. గత పదిహేనేళ్లుగా ఇంతటి భీభత్సాన్ని చూడలేదు : చేవూరు విజయ్ మోహన్ రెడ్డి : గత పదిహేనేళ్ల కాలంలో మిచౌంగ్ తుఫాన్ సృష్టించినంత భీభత్సాన్ని చూడలేదని వైసీపీ నాయకులు చేవూరు విజయ్ మోహన్ రెడ్డి అన్నారు. పెద్ద నమపెద్ద మామిడి చెట్లు కూలిపోయాయన్నారు. ప్రభుత్వం రైతులను ఆదుకోవాలన్నారు. పది ఎకరాల నిమ్మతోట ధ్వంసమైంది : రైతు వేణురెడ్డి చెన్నూరు సమీపంలోని తన పదెకరాల నిమ్మ తోట ధ్వంసమైందని రైతు వేణురెడ్డి వాపోయారు. పదేళ్లుగా పెట్టుబడులు పెడుతూ సాగు చేసుకుంటున్న తోటలోని 90 శాతం నిమ్మ చెట్లు వేళ్లతో సహా మట్టిలో నుండి పెకళించుకుని పడిపోయాయన్నారు. పిందెలన్నీ రాలిపోయాయన్నారు. దీంతో ఎకరానికి లక్ష





రూపాయల వరకూ నష్టం వాటిల్లనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

# రైతులని ఆదుకోండి : కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులు పంట శ్రీనివాసులు రెడ్డి

- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్డిఓ ఆఫీస్ ఎదుట నిరసన కార్యక్రమం
- రైతులని ఆదుకోండి ఎకరాకు 30 వేల రూపాయల చొప్పున ఇవ్వండి
- గూడూరులో విద్యుత్తు ని పునరావృతం చేయండి ప్రజలు పడే కష్టాల నుండి బయటకు తెండి.
- గూడూరు నియోజకవర్గ రైతులకి, కాంగ్రెస్ ఎప్పుడు తోడుగా ఉంటుంది పంట శ్రీనివాసులు రెడ్డి.






**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** మిచౌంగ్ తుఫాను తో నిమ్మ ,సవక ,బొప్పాయి ,వరి రైతులు తీవ్రంగా నష్టపోయారు అని రైతులను వెంటనే ఆదుకోవాలని నష్టపరిహారంగా ఎకరాకు 30 వేలరూపాయలు ఇచ్చి రైతులని ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులు పంట శ్రీనివాసులు రెడ్డి డిమాండ్ చేశారు. తిరుపతి జిల్లా గూడూరు ఆర్డిఓ ఆఫీస్ నందు కాంగ్రెస్ పార్టీ అధ్వర్యములో తిరపతి జిల్లా అధ్యక్షుడు పంట శ్రీనివాసులు రెడ్డి, ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది , ఆర్డీవో లేకపోవడంతో ,ఏవో అధికారికి ,వినతిపత్రం అందజేయడం జరిగింది ,ఈ సందర్భంగా పంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ , తుఫాను తో నిమ్మ ,సవక ,బొప్పాయి ,వరి రైతులు తీవ్రంగా నష్టపోయారు వారి నష్టపరిహారంగా ఎకరాకు 30 వేలరూపాయలు ఇచ్చి రైతులని ఆదుకోవాలని అంతేకాకుండా గూడూరు పరిసర ప్రాంతంలో విద్యుత్ సరిగా లేకపోవడం వల్ల నీటికి పడుతున్న ఇబ్బందులు , కష్టాలు అన్ని ఇన్ని కావు మున్సిపాలిటీ నుంచి రావాల్సిన నీరు కూడా రావడంలేదని గూడూరు పట్టణ ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారు ఇప్పటికైనా దానికి సంబంధించిన అధికారులు స్పందించి త్వరితగతిన పునరావృతం చేసి గూడూరు ప్రజలను ఆదుకోవాల్సిందిగా తెలియజేశారు చిలకూరు మండలం ప్రెసిడెంట్ వేమయ్య,గూడూరు మండల ప్రెసిడెంట్ బండి భాస్కర్ రెడ్డి, దర్శి నాగభూషణము ,శ్రీహరి , రైతులు , కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.